ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 22-9-2025 సంపుటి : 1 సంచిక :99 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## రష్యాపై ఆంక్షలకు యూకే ప్రధాని ఒకే చెప్పారు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్ తదితర దేశాలపై గుర్రుగా ఉంటున్నాడు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్ తదితర దేశాలపై గుర్రుగా ఉంటున్నాడు. రష్యా చమురు కొనుగోలు చేసే దేశాలే మిగతా 2లో

## బగ్రామ్‌పై నిర్ణయం అఫ్గాన్ ప్రజలదే: చైనా

బగ్రామ్ వైమానిక స్థావరం పునర్నిర్మాణ నిర్ణయాన్ని అఫ్గానిస్థాన్, దాని ప్రజలకే వదిలివేస్తున్నామని చైనా ప్రకటించింది.



బీజింగ్: బగ్రామ్ వైమానిక స్థావరం పునర్నిర్మాణ నిర్ణయాన్ని అఫ్గానిస్థాన్, దాని ప్రజలకే వదిలివేస్తున్నామని చైనా ప్రకటించింది. చైనాకు దగ్గరగా ఉన్నందున మిగతా 2లో

## రష్యా నుంచి చమురు కొనుగోలు చేయం

ట్రంప్‌కు హామీ ఇచ్చిన బ్రిటన్ ప్రధాని

రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపివేసేందుకు బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ అంగీకరించారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు.



వాషింగ్టన్ : రష్యా నుంచి చమురు దిగుమతులను నిలిపివేసేందుకు బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ అంగీకరించారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. మిగతా 2లో

## బీసీ అభివృద్ధి ప్రోగ్రాములకు గుర్తింపు - ఏపీకి స్కోచ్ పురస్కారం




- బీసీలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గుర్తించడంతో పాటు... పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ సోషల్ జస్టిస్ సెక్యూరిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్కోచ్ అవార్డు ను ప్రకటించింది
- ఈ క్రమంలో ఏపీ బీసీ, ఈ డబ్ల్యూఎస్, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఢిల్లీలో ఈ అవార్డును అందజేశారు.
- ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును ఏపీ బీసీ సంక్షేమ శాఖకు ప్రకటించడంపై ని మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు.

# చంద్రబాబు గారూ...
# ఇదేం రాక్షసత్వం...

శాంతియుత ఆందోళనలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు?

నిరసన తెలుపుతున్న వారిపై ఎందుకు లాఠీచార్జ్ చేశారు?

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ ఆందోళనలు

నిరసనకారులపై లాఠీఛార్జ్, అరెస్టులను ఖండించిన జగన్

ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకునేదాకా పోరాటం ఆగదని హెచ్చరిక

ఆందోళనల్లో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, విద్యార్థులకు అభినందనలు

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన ఆందోళనలను అణచివేస్తున్నారని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ పార్టీ నాయకులు, విద్యార్థులపై లాఠీఛార్జులు, అరెస్టులు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు.

**మా వాళ్లను ఎందుకు అడ్డుకుంటున్నారు?: జగన్**

**నిరసన తెలిపే హక్కును కాలరాస్తారా?**

**సీఎం చంద్రబాబును నిలదీసిన వైఎస్ జగన్**

**రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అనేది ఉందా?**

**ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారు**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన ఆందోళనలను అణచివేస్తున్నారని ఆ పార్టీ అధినేత జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా మిగతా 2లో

ప్రజల పక్షాన నిలిచి అటు శాసనమండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయి" అంటూ జగన్ హెచ్చరించారు.



## రైతుల కన్నా ఓజీ మీదే శ్రద్ధ ఎక్కువైంది



- రాష్ట్రంలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నా.. కూటమి ప్రభుత్వం వాళ్ల సమస్యలను గాలికి వదిలేసిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.
- రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా పవన్ సినిమా టికెట్ రేట్లను పెంచడంలోనే బిజీగా ఉందంటూ మండిపడ్డారు.
- రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మిగతా 2లో

## 'ఛలో మెడికల్ కాలేజ్' విజయవంతం

**మెడికల్ కాలేజీల నిర్మాణానికి నిధుల కొరత లేదు**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు మేరకు నిర్వహించిన ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమం విజయవంతం అయిందని మాజీ మంత్రి విడదల రజని అన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ ఇచ్చిన జీవోను తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు



ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్ పిలుపు మేరకు నిర్వహించిన ఛలో మెడికల్ కాలేజ్ కార్యక్రమం విజయవంతం అయిందని మాజీ మంత్రి విడదల రజని అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ ఇచ్చిన జీవోను మిగతా 2లో

## రేషన్ తొలగింపు ప్రయత్నం దారుణం



చండీగఢ్‌లో నుంచి ఐదు రోజుల పాటు సీపీఐ జాతీయ మహా సభలు జరుగనున్నాయి.

దాదాపు 750 మంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరుకానున్నారు.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై జాతీయ మహా సభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు.

న్యూఢిల్లీ : చండీగఢ్‌లో నుంచి ఐదు రోజుల పాటు మిగతా 2లో

## నా వంటి నాయకులు కూడా పల్నాడు రాలేని పరిస్థితి ఉండేది

**రాష్ట్రంలో చెత్త రాజకీయాలను కడిగేస్తా..**

పల్నాడు జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం

మాచర్లలో ప్రజావేదిక సభలో చంద్రబాబు ప్రసంగం

రాష్ట్రంలో చెత్త రాజకీయాలను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని ఉద్ఘాటన



ఆంధ్రప్రదేశ్ లో చెత్త రాజకీయాలను కడిగేస్తానని సీఎం చంద్రబాబు అన్నారు. మాచర్ల లో సర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మిగతా 2లో

## పదేపదే నాకు శీల పరీక్ష పెట్టడం సరికాదు



- పార్టీ మారుతున్నాననే వార్తలను ఖండించిన ఈటల
- పార్టీ మారడం బట్టలు మార్చినంత ఈజీ కాదని వ్యాఖ్య
- వ్యక్తిత్వ హననం చేయొద్దంటూ మీడియాకు హితవు మిగతా 2లో

# ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్'

ఆల్మట్టి ఎత్తు పెంపుతో తెలంగాణకు కర్ణాటక కాంగ్రెస్ మరణశాసనం

కొత్త వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ విధింపుపై కేటీఆర్ ఆగ్రహం

ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వకుండా ప్రజలపై భారం మోపడం ఏంటని ఫైర్

వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు అదనపు వసూలు

తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారిపై 'రోడ్ సేఫ్టీ సెస్' పేరుతో ప్రభుత్వం అదనపు భారం మోపడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు.

ఇది పేద, మధ్యతరగతి ప్రజలను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు.

రహదారి ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సింది పోయి, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.

రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి రహదారుల భద్రతా ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయాలని చూడటం దారుణమని కేటీఆర్ అన్నారు.

**గ్యారెంటీలను గాలికొదిలేసి పన్నులు వేస్తున్నారు**

**ఇది పేద, మధ్యతరగతిని దగా చేయడమే**

తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారిపై 'రోడ్ సేఫ్టీ సెస్' పేరుతో ప్రభుత్వం అదనపు భారం మోపడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మిగతా 2లో

కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.



## నన్ను ట్రోల్ చేసి ఫేమస్ చేసింది బీఆర్ఎస్ నాయకులే



- నన్ను ట్రోల్ చేసి ఫేమస్ చేసింది బీఆర్ఎస్ నాయకులే అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.
- నేను మాట్లాడిన దాంట్లో కొంత భాగం తీసి ప్రచారం చేస్తున్నారని, నాపై ట్రోల్ చేస్తే భయపడి సైలెంట్ ఉంటానని బీఆర్ఎస్ నాయకులు భ్రమపడుతున్నారని ఫైర్ అయ్యారు. మిగతా 2లో

## రష్యాపై ఆంక్షలకు యూకే ప్రధాని ఒకే చెప్పారు

లక్ష్యంగా పలు చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పడం కోసం రష్యాపై ఆంక్షలు విధించేందుకు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ అంగీకరించారని ట్రంప్ చెప్పారు.యూకే పర్యటన ముగించుకున్న ట్రంప్ అమెరికాకు తిరిగి వెళ్తుండగా ఎయిర్‌ఫోర్స్‌వన్‌లో మీడియాతో మాట్లాడారు. యుద్ధం ముగింపు తాను అనుకున్న దానికంటే కష్టంగా ఉందని అన్నారు. స్టార్మర్‌తో జరిగిన భేటీలో ఉక్రెయిన్ అంశం కూడా చర్చకు వచ్చిందని తెలిపారు. ఈయూ, నాటో దేశాలు మాస్కో నుంచి చమురు కొనుగోలు చేయడం గురించి తాను లేవనెత్తానని, దాంతో స్టార్మర్ కొంచెం ఇబ్బందిపడ్డారని చెప్పారు.ఆ తర్వాత అది మంచి విషయం కాదని అతడు కూడా అంగీకరించాడని ట్రంప్ తెలిపారు. ఈ విషయంపై తాను స్టార్మర్‌ను అభినందిస్తున్నానని అన్నారు.

## బగ్రామ్‌పై నిర్ణయం అఫ్గాన్ ప్రజలదే: చైనా

ఈ వైమానిక స్థావరాన్ని తిరిగి పొందేందుకు అమెరికా వ్యూహాలు రచిస్తోందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఈ మేరకు స్పందించింది.అమెరికాకు గణనీయ ఆర్థిక, సైనిక పోటీదారుగా ఎదుగుతోన్న చైనాకు సమీపంగా ఉన్నందునే బగ్రామ్‌లో అమెరికా ఉనికి కీలకమని ట్రంప్ వ్యాఖ్యానించారు. అఫ్గానిస్థాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని తమ దేశం గౌరవిస్తుందని చైనా విదేశాంగ ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. ''అఫ్గానిస్థాన్ భవిష్యత్తు ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచి పోషించడం వల్ల మద్దతు లభించదు.ప్రాంతీయ స్థిరత్వం కోసం సంబంధిత పక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషించగలవని మేం ఆశిస్తున్నాం" అని లిన్ పేర్కొన్నారు. బ్రిటన్ పర్యటనలో భాగంగా ప్రధాని కీర్ స్టార్మర్‌తో భేటీ అనంతరం మాట్లాడిన డొనాల్డ్ ట్రంప్.. అఫ్గానిస్థాన్‌లోని బగ్రామ్ వైమానిక స్థావరానికి అమెరికా సైన్యాన్ని మళ్లీ పంపే అంశంపై కసరత్తు చేస్తున్నానని వెల్లడించారు. దీనిపై అమెరికా శ్వేతసౌధం లేదా పెంటగాన్(అమెరికా రక్షణ విభాగం) నుంచి ఎటువంటి స్పందన వెలువడలేదు. అయితే బగ్రామ్ వైమానిక స్థావరాన్ని స్వాధీనం చేసుకోవాలన్న ట్రంప్ పిలుపును అఫ్గానిస్థాన్ వ్యతిరేకించింది.

## రష్యా నుంచి చమురు కొనుగోలు చేయం

అంతేకాక ఆంక్షలు విధించడంలో భాగస్వామి అవుతానని కూడా చెప్పారని అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తున్న నాటో, యూరోపియన్ యూనియన్ దేశాలపై తాను విమర్శలు చేసినప్పుడు స్టార్మర్ 'ఇబ్బంది' పడ్డారని చెప్పుకొచ్చారు. బ్రిటన్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వస్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ట్రంప్ విలేకరులతో ముచ్చటించారు. ఉక్రెయిన్ గురించి స్టార్మర్ మీతో మాట్లాడారా అని విలేకరులు ప్రశ్నించగా రష్యా నుంచి యూరోపియన్ దేశాలు చమురును కొనుగోలు చేస్తుండడంపై బ్రిటన్ నేత కొంత ఇబ్బంది ఫీల్ అయ్యారని తెలిపారు.'నేను యూరప్‌ను విమర్శించడం బ్రిటన్ ప్రధానిని ఇబ్బంది పెట్టింది. మీకు తెలుసు. నాటో దేశాలు, ఈయూ దేశాలు%8%మీరు ఏ పేరుతో అయినా పిలవండి.

### బీసీ అభివృద్ధి ప్రోగ్రాములకు గుర్తింపు - ఏపీకి స్కోచ్ పురస్కారం

బీసీలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గుర్తించడంతో పాటు... పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ సోషల్ జస్టిస్ సెక్యూరిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి స్కోచ్ అవార్డు ను ప్రకటించింది. ఈ క్రమంలో ఏపీ బీసీ, ఈ డబ్ల్యూఎస్, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఢిల్లీలో ఈ అవార్డును అందజేశారు. ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును ఏపీ బీసీ సంక్షేమ శాఖకు ప్రకటించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని తెలిపారు మంత్రి సవిత.ఈ సందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడారు. బీసీల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని నొక్కిచెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో బీసీ నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమ శాఖ తరపున పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

## రైతుల కన్నా ఓజీ మీదే శ్రద్ధ ఎక్కువైంది

రాష్ట్రంలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నా.. కూటమి ప్రభుత్వం వాళ్ల సమస్యలను గాలికి వదిలేసిందని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా పవన్ సినిమా టికెట్ రేట్లను పెంచడంలోనే బిజీగా ఉందంటూ మండిపడ్డారు. కడపలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ, రైతులు యూరియా కోసం ఇబ్బంది పడుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎరువులు, యూరియా అందకుండా రైతులు నష్టపోతున్నారు. అయినా వాళ్ల సమస్యలను ఈ ప్రభుత్వం గాలికొదిలేసింది. ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలి. రైతుల సమస్యల పరిష్కారానికి వైఎ?స్సార్‌సీపీ పోరాటం చేస్తుంది. పవన్ ఓజీ సినిమా టికెట్ పెంపుపై ఉన్న శ్రద్ధ రైతులపై పెడితే బాగుండు. కూటమి నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమం విజయవంతమైంది. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే చూస్తూ ఊరుకోం. ఎలాగైనా అడ్డుకుని తీరతాం. ఎంతటి పోరాంట చేయడానికైనా సిద్ధం అని వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు.

## రేషన్ తొలగింపు ప్రయత్నం దారుణం

సీపీఐ జాతీయ మహా సభలు జరుగనున్నాయి. దాదాపు 750 మంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై జాతీయ మహా సభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐలో 75 ఏళ్ల వయోపరిమితి అమలుపై సీపీఐ మహాసభల్లో చర్చిస్తామని చెప్పారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో అవినీతి, నిరుద్యోగం పెరిగి యువత తిరగబడ్డారన్నారు.కేంద్రం అన్ని వ్యవస్థలను కంట్రోల్ చేస్తోందన్నారు. సెబీ అదానీ గ్రూప్‌కు క్లీన్ చిట్ ఇచ్చిందని.. అండమాన్ నికోబర్ దీవులను అదానికి అప్పగించారన్నారు. అదానికి మద్దతుగా మోడీ నిలుస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. అదానికి వచ్చే ఆదాయం... సగటుగా వచ్చే ఆదాయం పోల్చి తలసరి ఆదాయం లెక్కగడతారా అని ప్రశ్నించారు. సెల్ ఫోన్లు, కార్లు పెరిగాయని రేషన్ బియ్యం తినేవారు లేరని రేషన్ కార్డులను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.రేషన్ బియ్యం అమ్మేవారిని పట్టుకోకుండా రేషన్ కార్డులు తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారని అన్నారు. ఫుట్ పాత్‌పై పడుకునే వాడు కూడా సెల్ ఫోన్ వాడుతున్నారని తెలిపారు. ఫోన్ వాడినంత మాత్రాన పేదరికం లేనట్లా అంటూ నారాయణ ప్రశ్నించారు.

## పదేపదే నాకు శీల పరీక్ష పెట్టడం సరికాదు

తాను పార్టీ మారుతున్నట్లుగా గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఫుల్ స్టాప్ పెట్టారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు తనపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నాయని ఆరోపిస్తూ, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.కొన్ని వార్తాపత్రికలు, యూట్యూబ్ ఛానళ్లు తాను పార్టీ మారుతున్నట్లుగా కథనాలు ప్రసారం చేస్తున్నాయని, ఈ వార్తలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఈటల తన పోస్టులో పేర్కొన్నారు. "బురద చల్లి కడుక్కోమనటం, బట్ట కాల్చి మీద వేయడం మంచి పద్ధతి కాదు. నేను మాటలు మార్చే, పార్టీలు మారే వ్యక్తిని కాదు" అని ఆయన స్పష్టం చేశారు.పార్టీ మారడమనేది బట్టలు మార్చుకున్నంత సులభం కాదని, జీవితంలో అది ఒక గొప్ప నిర్ణయంగా ఉండాలని, దానికి బలమైన కారణం కూడా ఉండాలని ఈటల అభిప్రాయపడ్డారు.

## నన్ను ట్రోల్ చేసి ఫేమస్ చేసింది బీఆర్ఎస్ నాయకులే

నన్ను ట్రోల్ చేసి ఫేమస్ చేసింది బీఆర్ఎస్ నాయకులే అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.ఈ మేరకు ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు.నేను మాట్లాడిన దాంట్లో కొంత భాగం తీసి ప్రచారం చేస్తున్నారని, నాపై ట్రోల్ చేస్తే భయపడి సైలెంట్ ఉంటానని బీఆర్ఎస్ నాయకులు భ్రమపడుతున్నారని ఫైర్ అయ్యారు.నేను ఒక్కరోజు ప్రెస్‌మీట్ పెడితే బీఆర్ఎస్ సోషల్ మీడియా 3 రోజులు ప్రచారం చేస్తోందని తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ఏ సంవత్సరం ఎన్ని నీళ్లు వాడారో వివరాలు పట్టుకుని రావాలని సవాల్ చేశారు.

## 'మన టాలెంట్ చూసి భయపడుతున్నట్లున్నారు'

అమెరికా హెచ్1బీ వార్షిక వీసా కోసం దరఖాస్తు రుసుము భారీ పెంచిన నేపథ్యంలో ఒకవైపు ఆందోళన నెలకొంది. యూఎస్ వెళ్లాలనుకునే భారతీయుల ఆశలకు దాదాపు గండిపడింది. సుమారు లక్ష అమెరికన్ డాలర్ల(రూ. 83 లక్షలు) రుసుము చెల్లిస్తే కానీ కొత్తగా హెచ్ 1 బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారిక అవకాశం ఉండదు. అంటే తమ దేశానికి రావొద్దని పరోక్షంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చేశారు. తమ దేశ సంపదను భారతీయులు కొల్లగొట్టేస్తున్నారనే భయం ట్రంప్‌లో మొదలైనట్లుంది.భారతీయుల్లో టాలెంట్‌కు కొదవ లేకపోవడంతో అమెరికాలోని అవకాశాలను ఇట్టే అందిపుచ్చుకుంటున్నారు. ఈ తరుణంలో హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుము పెంపుతో దీనిని అడ్డుకోవాలనే ప్రయత్నంలో భాగంగా ట్రంప్ తన అసూయను బయటపెట్టేసుకున్నారు. ఎప్పుడూ లేని విధంగా హెచ్ 1 బీ వీసా దరఖాస్తు రుసుమును పెంచేశారు. దీనిపై కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ' మన దేశంలోని యువత ప్రతిభకు అమెరికా భయపడినట్లుంది' అంటూ చమత్కరించారు. ఇదే విషయంపై ఓ జాతీయ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గోయల్ మాట్లాడారు. రేపు(సోమవారం, సెప్టెంబర్ 22వ తేదీ) వాణిజ్య చర్చల్లో భాగంగా అమెరికా పర్యటనకు బయల్దేరి వెళ్లనున్నారు గోయల్. అయితే ముందుగానే అమెరికా విధించిన హెచ్ 1 బీ వీసా రుసుముకు సంబంధించి ఎదురైన ప్రశ్నకు గోయల్ స్పందించారు.

# చంద్రబాబు గారూ... ఇదేం రాక్షసత్వం...

నిరసన తెలుపుతున్న తమ పార్టీ నాయకులు, విద్యార్థులపై లాఠీఛార్జులు, అరెస్టులు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ప్రశ్నల వర్షం కురిపిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.చంద్రబాబు గారూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరఫున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైసీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్ లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు? ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా? మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం?మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణకోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితోపాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసనమండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉద్ధృతంగా కొనసాగుతాయి" అంటూ జగన్ హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తూ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిుస్తూ వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం శాంతియుతంగా ఆందోళనలు, ర్యాలీలు నిర్వహించిన వారిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం దారుణమని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల తరఫున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా? అంటూ సీఎం చంద్రుబాబును నిలదీశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు పోరుటాలు మరింత ఉద్ధృతంగా కొనుసాగుతాయని స్పష్టం చేశురు. ఈ మేరకు శుక్రువారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. అందులో ఏమన్నారంటే..' చంద్రబాబు గారూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆురోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల ప్రైువేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజల తరఫున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైఎస్సార్‌సీపీ యూుత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? ఎందుకు లాఠీచార్జ్ చేశారు? గృహ నిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు? ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? ప్రజల తరఫున నిురసన తెలిపే రాజ్యాంగపరమైన హక్కులను కాలరాస్తారా? ' మీరు స్కాములు చేస్తూ ప్రజల ఆస్తులైన గవర్నమెంట్ మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరఫున గొంతెత్తితే అణుచి వేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేుకిుస్తూ అసెంబ్లీ వెలుపల కూడా మా పార్టీ ఎమ్మెల్సీులు నిరుసిస్తుంటే పోలీసులతో దౌర్జన్యం చేయించడం మీ బరితెుగింపు కాదా? ఈ కార్యక్రమాన్ని కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం? ' మీరింతగా తెగబడినా ప్రజా ప్రయోజనాల పరిరక్షణ కోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితోుపాటు యువతీ యువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసన మండలిలో, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలో విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నా. పేదల ఆరోగ్య భుద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం, మెుడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకు పోరాటాలు ఉధృతంగా కొనసాగుతాయి. తమ కార్యకలాపాలను మార్చాలనుకునే సంస్థలకు భారతదేశం, తెలంగాణ సరైన గమ్యస్థానమని ఆయన పేర్కొన్నారు.ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రంప్ తీసుకునే నిర్ణయాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే సంస్థలు అమెరికాను వీడాలనుకుంటే, వారికి తెలంగాణ స్వాగతం పలుకుతుంది. భారతదేశానికి రండి. ఇక్కడకు వచ్చి పెట్టుబడులు పెట్టండి'' అని పిలుపునిచ్చారు. ఇక్కడ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం ఉందని ఆయన స్పష్టం చేశారు.భారతీయ విద్యార్థులను అమెరికా విశ్వవిద్యాలయాల్లోకి రానివ్వబోమని డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకుంటే, ఆ విశ్వవిద్యాలయాలే భారత్‌కు వస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి విశ్వవిద్యాలయాలతో కూడా సంప్రదింపులు జరుపుతామని ఆయన తెలిపారు. తెలంగాణకు తరలివచ్చే సంస్థలకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సౌకర్యాలను కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం "తెలంగాణ విజన్ డాక్యుమెంట్ - 2047''ను రూపొందించామని, దీనిని ఈ ఏడాది డిసెంబర్ 9న అధికారికంగా విడుదల చేస్తామని తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలును 70 కిలోమీటర్ల నుంచి 150 కిలోమీటర్లకు విస్తరిస్తామని, రోజువారీ ప్రయాణికుల సంఖ్యను 5 లక్షల నుంచి 15 లక్షలకు పెంచడమే లక్ష్యమని వివరించారు. సబర్మతీ నది తరహాలో మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును చేపట్టి హైదరాబాద్ రూపురేఖలు మారుస్తామన్నారు.యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని కూడా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని దేశ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించిన ఆయన, వారు రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని కోరారు.ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు.

# ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్'

మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు. రహదారి ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సింది పోయి, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు.రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి రహదారుల భద్రతా ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయాలని చూడటం దారుణమని కేటీఆర్ అన్నారు. కొత్తగా కొనే ప్రతి వాహనంపై రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు సెస్ వసూలు చేయాలన్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.'హైడ్రా' వంటి తప్పుడు విధానాలతో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చుకోవడానికే ఇలాంటి పన్నులు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇచ్చిన గ్యారెంటీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల నుంచి రూ. 270 కోట్లు ముక్కుపిండి వసూలు చేసేందుకు కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని, అప్పు చేసి వాహనాలు కొనే సామాన్యుల జేబులు కొట్టే ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు కాంగ్రెస్ సర్కారును క్షమించరని ఆయన హెచ్చరించారు.కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్ ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలి. కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కూడా పడావు పడుతుందన్నారు.ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే 70 వేల కోట్లు ఖర్చు చేయడంతో పాటు లక్షా 30 వేల ఎకరాలను భూమిని సేకరిస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం చెపుతుందన్నారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,డొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని కేటీఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందన్నారు. . ఎత్తు పెంపు తో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉండగానే కర్ణాటక సర్కారు ఇంత దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని కేటీఆర్ నిలదీశారు.కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వెంటనే స్పందించి సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారని, కానీ రేవంత్ మాత్రం ఇంకా మొద్దు నిద్ర వీడలేదని కేటీఆర్ విమర్శించారు. మహారాష్ట్ర మద్దతు కూడగట్టుకుని సుప్రీంలో పోరాడాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రిపై ఉందన్న కేటీఆర్, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేసీఆర్ పక్క రాష్ట్రాల సిఎంలతో స్వయంగా మాట్లాడి, అభ్యంతరాలను తొలగించి ప్రాజెక్టును పూర్తిచేశారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలన్న చిత్తశుద్ధి రేవంత్ కు లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న ఇప్పుడు కృష్ణా జలాలను కర్ణాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు రైతులతో కలిసి బీఆర్ఎస్ మహోద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు.

# ఛలో మెడికల్ కాలేజ్' విజయవంతం

తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే దిగొచ్చేదాకా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని రజని హెచ్చరించారు. పోలీసులను ప్రయోగించి నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూసినా పార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువత, ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారని వివరించారు. మెడికల్ కాలేజీలు పూర్తి కాలేదని కూటమి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఆయా మెడికల్ కాలేజీల వద్దకు వెళ్లి ఫొటోలు, వీడియోలు ప్రదర్శించారని ఆమె మీడియాకు వివరించారు. ఆమె ఇంకా ఏమన్నారంటే..

### మెడికల్ కాలేజీల నిర్మాణానికి నిధుల కొరత లేదు

వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఛలో మెడికల్ కాలేజీల కార్యక్రమం విజయవంతమైంది. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రూ.8,500 కోట్ల వ్యయంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి 5 కాలేజీలను పూర్తి చేశారు. వాటిల్లో అడ్మిషన్లు పూర్తయ్యి క్లాసులు జరుగుతున్నాయి. ఎన్నికల నాటికి పూర్తయిన పాడేరు మెడికల్ కాలేజీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రారంభించింది.వైఎస్ జగన్ మీద కక్షతో పులివెందుల మెడికల్ కాలేజీని మాత్రం ప్రారంభించకుండా ఎన్ఎంసీ సీట్లు కేటాయించినా వద్దని లేఖరాసిన నీచుడు చంద్రబాబు. వీటితో పాటు రెండో దశలో ప్రారంభంకావాల్సిన మరో 3 మెడికల్ కాలేజీలు 90 శాతం పనులు పూర్తయినా, కూటమి ప్రభుత్వం వచ్చాక 15 నెలలుగా పెండింగ్ పనులను పూర్తి చేయకుండా పక్కనపెట్టేశారు. మూడో దశలో పూర్తి చేయాల్సిన కాలేజీలు సైతం పిల్లర్ల దశలో ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి కూడా పనులన్నీ ప్రణాళిక ప్రకారం శరవేగంగా జరుగుతుండేవి. మెడికల్ కాలేజీలు పూర్తయితే వైఎస్ జగన్‌కి మంచి పేరు వస్తోందన్న కుట్రతో ప్రారంభించకుండా సేఫ్ క్లోజర్ పేరుతో మూసేసిన నీచ చరిత్ర చంద్రబాబుది.పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలని కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. కాలేజీల నిర్మాణం నిధుల కొరత కారణంగా ఆగిపోకూడదన్న ఉద్దేశంతో సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్, నాబార్డు నిధులు వచ్చేలా టైఅప్ చేసుకున్నారు. పేదల వైద్యం ప్రభుత్వ బాధ్యతగా భావించి వైయస్ జగన్ అంత గొప్పగా ఆలోచించి ముందుచూపుతో వ్యవహరిస్తే కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు వాటిని పీపీపీ పేరుతో పప్పు బెల్లాలకు తన వారికి కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారు.10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీలు, ప్రభుత్వ ఆస్తులను దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. ప్రజారోగ్యం గురించి ఆలోచించకుండా, మెడిసిన్ చదివి డాక్టర్ కావాలని కలలు కంటున్న పేద విద్యార్థుల ఆశలను చిదిమేస్తూ దోపిడీయే ధ్యేయంగా సీఎం చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకున్నాడు.

### పోలీసుల వేధింపులకు లెక్క చేయకుండా వచ్చారు

ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మరీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చింది. వైఎస్సార్‌సీపీ వాదనకు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనలపై సమాధానం చెప్పుకోలేని కూటమి ప్రభుత్వం, కాలేజీల నిర్మాణమే జరగలేదని విష ప్రచారం మొదలు పెట్టింది.

# నా వంటి నాయకులు కూడా పల్నాడు రాలేని పరిస్థితి ఉండేది

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మాచర్లలో చాలాకాలం ప్రజాస్వామ్యం లేకుండాపోయిందని అన్నారు. కొందరు నేతలు రౌడీయిజంతో విధ్వంసం చేశారని కామెంట్ చేశారు. నియోజకవర్గంలో చాలా అరాచకాలు జరిగాయని.. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము అధికారంలోకి రాగానే రాయసీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేశానని అన్నారు. ఇక నుంచి పల్నాడు లో రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదని మాస్ వార్నింగ్ ఇచ్చారు. తాను 2014 నాటి సీఎంను కాదని.. 1995 నాటి సీఎంను అంటూ హెచ్చరించారు. గత ప్రభుత్వం చెత్త మీద కూడా పన్ను వేసిందని.. చెత్తను కూడా తొలగించలేదని అన్నారు. తాము అధికారంలోకి వస్తూనే చెత్త మీద పన్ను తొలగించామని.. చెత్తను లేకుండా చేశామని తెలిపారు. చెత్తను మాత్రమే కాదు.. రాబోయే రోజుల్లో చెత్త రాజకీయాలను కూడా కడిగేస్తానని సీఎం చంద్రబాబు కామెంట్ చేశారు.రౌడీయిజం.. నేరాలు ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోనని ఏపీ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడు జిల్లా మాచర్లలో ప్రజావేదిక బహిరంగ సభలో ఆయన మాట్లాడారు."ఇటీవల వరకు మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. చాలా అరాచకాలు జరిగాయి. నాలాంటి నాయకుడే మాచర్లకు రాలేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఎవరైనా ఇక్కడికి స్వేచ్ఛగా వచ్చే పరిస్థితి చూస్తున్నాం. రాయలసీమలో ముఠాలు లేకుండా చేశాం. పల్నాడులో జాగ్రత్తగా ఉండాలని.. ప్రజలపై దాడులు చేయొద్దని హెచ్చరిస్తున్నా. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడదాం. ఎవరి ప్రవర్తన బాగాలేకపోయినా ప్రజలు క్షమించరు.'సూపర్ సిక్స్' పథకాలు అమలు చేశాం. ఒకేసారి రూ.12 వేల కోట్లు నేరుగా ప్రజలకు అందజేశాం. ఆడబిడ్డల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశాం. వారికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. అందరు పిల్లలకు 'తల్లికి వందనం' ఇచ్చాం. రైతులకు అన్నదాత సుఖీభవ ద్వారా ఆదుకుంటున్నాం. పింఛన్ల రూపంలో ఏడాదికి రూ.34 వేలకోట్లు ఇస్తున్నాం. ఏడాదిలో 16 వేలమందికి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చాం. మున్ముందు 10 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్నా. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలే ఉన్నాయి. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు నిజమైన దసరా, దీపావళి వచ్చాయి. నిత్యవసర వస్తువుల ధరలు అందుబాటులోకి వచ్చాయి.చెత్త తీస్తేనే సరిపోదు.. మనసుల్లో చెత్తను కూడా పూర్తిగా తొలగించాలి. గత వైకాపా ప్రభుత్వం 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త రోడ్లపై వేసింది. చెత్తపై పన్ను విధించింది. మేం అధికారంలోకి రాగానే పన్ను తొలగించాం. అక్టోబర్ 2 గాంధీ జయంతి కల్లా లెగసీ వేస్ట్ తొలగిస్తాం. స్వచ్ఛ వాహనాలు ప్రజల ఇంటికి వస్తాయి. పాత వస్తువులు ఇస్తే కావాల్సిన నిత్యవసర వస్తువులు ఇస్తాం. ప్లాస్టిక్ వాడకం ద్వారా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. రాష్ట్రాన్ని 'ప్లాస్టిక్ ఫ్రీ'గా మారుస్తాం. చెత్త తొలగించడంతోపాటు చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం. అదేవిధంగా 2047నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండేలా ప్రణాళికలు అమలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి.నా లక్ష్యం ఒక్కటే. అందరికీ ఆదాయం పెరగాలి. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పనులు వెంటనే పూర్తవుతాయి. 730 సేవలు వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉన్నాయి. త్వరలో సంజీవని కార్యక్రమం తీసుకొస్తాం. అందరికీ రూ.2.5 లక్షల బీమా, పేదలకు రూ.25 లక్షల ఆరోగ్య బీమా అందుబాటులోకి తెస్తాం. ఇంటి వద్దే వైద్యం అందేలా చూస్తాం. సాంకేతిక సాయం అందించేందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. 2027 కల్లా పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం.పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా.. మాచర్లకు తాగునీరు సమస్య ఉంది. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలో అందరికీ సాగు, తాగునీరు అందిస్తాం. ఈ ఏడాది 94 శాతం ప్రాజెక్టుల్లో జలకళ కనిపిస్తోంది. కేంద్రంతో మాట్లాడి మిర్చి బోర్డు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తా. వ్యవసాయంలో పురుగు మందుల వాడకం తగ్గించండి. మాచర్లకు వంద పడకల ఆసుపత్రి మంజూరు చేస్తున్నా. ఇతర నియోజకవర్గాల్లోనూ ఆస్పత్రుల ఏర్పాటుపై దృష్టి సారిస్తాం. పల్నాడు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం" అని చంద్రబాబు తెలిపారు.ఇటీవలి వరకు పల్నాడు జిల్లా మాచర్లలో ఎంతటి భయానక వాతావరణం ఉండేదంటే, తన లాంటి నాయకుడు కూడా ఇక్కడికి రాలేని దుస్థితి ఉండేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఎవరైనా స్వేచ్ఛగా ఈ ప్రాంతానికి వచ్చే పరిస్థితి కల్పించామని ఆయన తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో నేను పోటీ చేస్తున్నాను. మీరు కూడా రండి. అంతా కలిసి ఒక టీంగా పోటీ చేద్దాం.




రోజూ మాకు అ సమస్యలు ఉన్నాయి, ఈ సమస్యలు ఉన్నాయి అని పోస్టులు పెడుతూ ఉంటారు. నాయకులు, అధికారులు ఎంత తిరిగినా వారి సమస్యలు పరిష్కరించడం లేదని వాపోతూ ఉంటారు. అలా సమస్యలు పరిష్కారం కాబడటం లేదు అని అనుకున్నప్పుడు భాదితులకు ఉన్న అద్భుతం మైన అవకాశం ఎన్నికలలో పోటీ చెయ్యటం. ఎన్నికలలో పోటీ చెయ్యటం ద్వారా బాధితులు తమ సమస్యలను ప్రజల లోకి తీసుకు వెళ్ళవచ్చు. అవి అప్పుడు ప్రజలలో చర్చకు వచ్చి పరిష్కారం దిశగా అడుగులు వేయబడతాయి. ఇంక అలా పోటీ చేసిన వారికి ప్రజలతో, అధికారులతో పరిచయాలు పెరుగుతాయి, నాయకులుగా గుర్తింపు పొందుతారుబీ భవిష్యత్ లో ఎన్నికలలో గెలవటానికి అవకాశం ఏర్పడుతుంది. కనుక సభ్యులు అందరూ స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చెయ్యటానికి ముందుకు రండి, మీకు తెలిసిన వారిని పోటీ చెయ్యమని ప్రోత్సహించండి. ఎన్నికలలో పోటీ ఎలా చెయ్యాలి?, నామినేషన్ ఎలా వెయ్యాలి?, ప్రచారం ఎలా చెయ్యాలి? లాంటి విషయాలు చెప్పటానికి సంస్కరణల పార్టీ మీకు తోడుగా ఉంటుంది..

Shaik Hussain
President
Reforms Party of India
9490789781

## “తల్లి పేరుతో ఒక చెట్టు “ నరేంద్ర మోడీ నినాదంతో వాడ వాడలా చెట్లు నాటే కార్యక్రమం

**– మోదీ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం**
**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ నూకల మధుకర్ జీ**



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** భారతీయ జనతా పార్టీ ఆదేశాలతో ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబరు 17 వ తారీఖున పుట్టిన రోజు సందర్భంగా “సేవా పక్షోత్సవాల” లో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో అనేక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఈ రోజు శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పలు రకాల చెట్లను నాటడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ నూకల మధుకర్ జీ పాల్గొన్నారు. మధుకర్ జీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ గారి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటే కార్యక్రమం, స్వచ్ఛత కార్యక్రమాలు విజయవంతంగా చేస్తున్నారని కోలా ఆనంద్ ని అభినందించారు. మోదీ గారి 75వ పుట్టినరోజు సందర్భంగా “తల్లి పేరుతో ఒక చెట్టు” ప్రతి మండలంలో 75 చెట్లు నాటడం జరిగినది. కోలా ఆనంద్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక చెట్టును నాటాలంటూ మన ప్రియతమా ప్రధాని మోదీ గారు పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రాణవాయువు–ఆరోగ్య రక్షణ కోసం విస్తారంగా చెట్లు నాటడం జరగాలని కోలా ఆనంద్ బీజేపీ నేతలు, కార్యకర్తలుకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ నూకల మధుకర్ జీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా ప్రధానకార్యదర్శి బీడీ బాలాజీ, ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జీ పాలెం తేజోవతి, అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ రెడ్డి, ఆర్. హరీష్ రెడ్డి, జాన్ మధుకర్, శ్యాం చంద్ గెహ్లాట్, అన్నపూర్ణమ్మ, రాజా రాయల్, భీమవరం నరేష్, రమణారెడ్డి, హరీష్, అయ్యప్ప, వేణు, ఆనంద్, ముని రాజా, హరి, రవి, భాస్కర్, ఇమ్మాన్యులు, అశోక్, అరోగ్య కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కావలి పట్టణం పాత శివాలయంలో

**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**



సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శ్రీ దుర్గాభ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి కన్యా మాస నవరాత్రోత్సవాలకు విచ్చేయవలసినదిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నీ ఆదివారం ఆలయ ఈవో, పూజారి, సిబ్బంది ఆహ్వానించారు.. తప్పక విచ్చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు..

## పవిత్రమైన తిరుమలపై వైసీపీ మరో అపచారం - అంజూరు చక్రధర్



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** తిరుమల శ్రీవారి ప్రతిష్ఠను దిగజారుస్తూ , వైసీపీ పాలనలో,టీటీడీ అధికారి రవికుమార్ పరకమని లో ప్రతి రోజు లక్షలాది రూపాయలు విలువయిన డాలర్స్ దొంగలించడం పై, వీలైనంత త్వరగా దర్యాప్తు చేసి, ఈ వ్యవహారంలో ఉన్న దోషులను కఠినంగా శిక్షించే విధంగా, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవలని, జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ కోరారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ గారు మాట్లాడుతూ,తిరుమల శ్రీవారికి హుండీల ద్వారా వచ్చిన కానుకలు, ముడుపులను దోచుకెళ్ళడం ఘోరమైన అపచారం... వైసీపీ ఐదేళ్ల పాలనలో అవినీతి రాజ్యమేలింది. సమస్త వనరులతోపాటు చివరకు తిరుమల శ్రీవారి సొత్తునూ వదలలేదు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ధార్మిక సంస్థ లలో, టిటిడి వంటి సంస్థలలో జరిగిన దోపిడీకి సంబంధించిన సంఘటనలపై ప్రత్యేకమైన జ్యుడీషియల్ కమిషన్ చేత విచారణ జరిపించి, వెంకన్న సంపదను దోచుకున్న దొంగలను కఠినంగా శిక్షించి, భక్తుల మనోభావాలను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కావలి పట్టణంలోని

**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**



విష్ణాలయంలో సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించే శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్ల శరన్నవరాత్రోత్సవాలకు విచ్చేయవలసినదిగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని ఆదివారం ఆలయ ఈవో, పూజారి, సిబ్బంది ఆహ్వానించారు.. తప్పక విచ్చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు..

## లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు సిగ్గుచేటు

**– ప్రజాపాలనని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం!**
**– అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు దక్కాలి!**
**– పార్టీలకతీతంగా నిరుపేదలకు న్యాయం చేయాలి!**
**– ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కన్వీనర్ మైదం రవి మహారాజ్!**
**– అఖిలపక్షం ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ!**



**గాయత్రి వార్తలు:** ప్రజా పాలన అని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అన్యాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులకు అన్యాయం చేస్తుందని ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కన్వీనర్ మైదం రవి అన్నారు. ఆదివారం నాగయ్య పల్లె గ్రామంలో అర్హులైన నిరుపేదల నుండి అఖిలపక్షం ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. నాగయ్య పల్లె గ్రామం తో పాటు అన్ని మండలంలోని అన్ని గ్రామాలలో అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించి ఎంపీడీవో, జిల్లా కలెక్టర్,ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. అఖిలపక్ష నాయకులతో కలిసి నిరుపేదలు నివసిస్తున్న గుడిసెలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ వారికి పథకాలు దక్కుతున్నాయని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని ఇది భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యస్ఫూర్తి కి విరుద్ధమని ఇప్పటికైనా అనర్హుల పేర్లు తొలగించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పాడి గేదెల పథకంతో పాటు వివిధ పథకాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ధర్మ సమజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్ గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్ బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య డీఎస్పీ మండల నాయకుడు మాదాసి రాజులతో పాటు బాధితులు పాల్గొన్నారు.

## ఏపిఎస్ ఆర్టీసి

**కావలి: గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**



కావలి డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షునిగా ఎన్నికైన దేవరకొండ శ్రీను ఆదివారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని యూనియన్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్మికుల, సిబ్బంది సమస్యల పరిష్కారానికి యూనియన్ నాయకులు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు...

## శ్రీకాళహస్తిలో జనసేన సరికొత్త పర్యటన

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**(రిపోర్టర్ – మునిరత్నం)**



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ తరఫున ఒక కొత్త ప్రజా పర్యటనకి శ్రీకారం చుట్టినట్లు పేట బ్రదర్స్ తెలియజేసారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ దశాబ్దాలు మారుతున్న ఎస్టీల యొక్క స్థితిగతులు అభివృద్ధికి దూరమవుతున్నాయని, కనీస వసతులు లేకుండా చిన్న చిన్న సంతోషాలకు దూరమవుతున్నారని, దీనికి గల కారణాలు తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళి, ఈ కూటమి ప్రభుత్వంలో ఎస్టీలను అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్లాలనేదే మా ఆశయం అన్నారు. ఈరోజు అందులో భాగంగా మొదటగా తొట్టంబేడు మండలం, పొయ్య పంచాయతీలోని ఎస్టీ కాలనీలో పర్యటించడం జరిగిందని, అక్కడ నివాసితులు చెప్పినటువంటి బాధాకరమైన సమస్యలు, ఎన్ని ప్రభుత్వాలు మారినా, మా బ్రతుకులు మాత్రం ఈ పూరి గుడిసెల్లోనే ఉందని, వర్షాకాలంలో మా బాధలు వర్ణించలేనివని, ఆ సమయంలో మా పసిబిడ్డల్ని చూస్తే మాకే బాధేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. మీ అందరికీ ఈ కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగేలా, ముఖ్యంగా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అయిన కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి మరియు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి , న్యాయం జరిగే దిశగా కృషి చేస్తామని వారికి తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, మనీ, నవీన్, కల్లిపూడి వెంకటేష్, ముని చంద్ర, భాను ప్రకాష్, ప్రదీప్ కుమార్, లక్ష్మణ్, దినేష్, చెంబేటి జానీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడు కుటుంబానికి అండగా బాసట స్నేహితుల బృందం

**– 50 వేల నగదు అందజేసిన 1998-99 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు..**



**గాయత్రి వార్తలు:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోని బాల్కొండ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ విధి నిర్వహణలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందిన బాల్య మిత్రుడి కుటుంబానికి పూర్వపు బాల్య మిత్రు లందారు బాసటగా ఉంటామని చెబుతూ అండగా నిలిచారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్ర పరిధిలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998- 99 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన ఇరగనేని ధనుంజయ్ ఈ నెల 11 న గురువారం గుండెపోటుకు గురై మృతి చందగా మరుసటి రోజు శుక్రవారం బాల్కొండలో అశ్రు నయనాల మధ్య కుటుంబ సభ్యుల, బంధువుల, అధికారుల, స్నేహితుల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. కాగా ఆదివారం మృతి చెందిన బాల్య మిత్రుడు ధనుంజయ్ ఇంటికి వెళ్లి బాల్యమిత్రుడి సతీమణి శ్రీలత కి తోటి పూర్వ స్నేహితుల బృందం తలా కొంత నగదును జమ చేసి రూ. 50000/- డబ్బులను అందజేసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు క్వింటాల్ బియ్యాన్ని పూర్వ విద్యార్థులు అందజేశారు. తోటి పూర్వ విద్యార్థులు తలా కొంత జమ చేసి మృతి చెందిన బాల్యమిత్రుడి కుటుంబానికి అందజేసి ఆ డబ్బులను వారి పాప వేద గాయత్రి పేరిట ఫిక్స్ డిపాజిట్ చేయించి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా వాడుకోవాలని ఆ కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బాల్య పూర్వపు మిత్రులు ఇట్టేడి మోహన్ రెడ్డి, మూడ అశోక్, రాస భూమేశ్వర్, వేల్పుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య వెనక్కి తగ్గుతున్నాడా..?



నందమూరి నట సింహం బాలకృష్ణ వెనక్కి తగ్గుతున్నాడా.. అదేంటి ఏ విషయంలో అంటే బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న అఖండ 2 సినిమా విషయంలో అని టాక్. ఈ సినిమాను సెప్టెంబర్ 25న రిలీజ్ లాక్ చేశారు. ఐతే ఆ డేట్ కి సినిమా రిలీజ్ చేయడం కష్టమని టాక్. ఓ పక్క ఆరోజే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ రిలీజ్ అవుతుంది. సుజిత్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఓజీ సినిమా ఇప్పటికే మరోసారి రిలీజ్ కన్ఫర్మ్ చేశారు.ఓజీ అసలైతే లాస్ట్ ఇయర్ సెప్టెంబర్ లో రిలీజ్ అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల లేట్ అవుతూ వచ్చింది. ఐతే ఓజీ రిలీజ్ అనుకున్న సెప్టెంబర్ 25కే అఖండ 2 రిలీజ్ లాక్ చేశారు. కానీ సినిమా రిలీజ్ గురించి ఎలాంటి అప్డేట్ ఇవ్వట్లేదు మేకర్స్. బాలయ్య, పవన్ కళ్యాణ్ ఇద్దరు ఒకే రోజు వస్తే ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే. రెండు సినిమాలు జోనర్లు వేరు. ఐతే ఇక్కడ మరో విశేషం ఏంటంటే రెండు సినిమాలను పాన్ ఇండియా రిలీజ్ చేస్తున్నారు.ఓజీ సినిమా కలకత్తా బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కుతుంది. అందుకే సినిమాను ఈసారి నేషనల్ వైడ్ రిలీజ్ అనుకుంటున్నారు. మరోపక్క అఖండ సినిమా తెలుగులో రిలీజై గ్రాండ్ సక్సెస్ అవగా హిందీలో కూడా ఆ సినిమా డబ్బింగ్ వెర్షన్ బాగా చూశారు. అందుకే అఖండ 2 సినిమా పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలు రెండు ఒకేసారి రిలీజైతే ఇంట్రెస్టింగ్ ఫైట్ ఉంటుంది.సినిమాలు రెండు కూడా డిఫరెంట్ కాన్సెప్ట్ కాబట్టి రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ఉంటే ఎలాంటి ఎఫెక్ట్ ఉండదు. ఇంకా బాక్సాఫీస్ దగ్గర సందడి ఉంటుంది. ఐతే అఖండ 2 రిలీజ్ విషయంలో మేకర్స్ క్లారిటీ ఇవ్వట్లేదు. ఈ సినిమాకు వి.ఎఫ్.ఎక్స్ వర్క్ బాగా ఉన్న కారణంగా అనుకున్న టైం కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న డౌట్ ఉందట. మరి ఈ కన్ ఫ్యూజన్ ఎన్నాళ్లకు క్లియర్ అవుతుందో చూడాలి.పవర్ స్టార్ ఫ్యాన్స్ మాత్రం సెప్టెంబర్ 25 కోసం ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఓజీ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. అఖండ 2 కి కూడా థమనే మ్యూజిక్ డైరెక్టర్. మరి ఈ రెండు సినిమాల ఫైట్ షురూ అయితే థమన్ తో థమన్ పోటీ పడతాడు. బాలకృష్ణ అఖండ 2 వాయిదా పడితే మాత్రం ఓజీ సింగిల్ రిలీజ్ ఉండే ఛాన్స్ ఉంది. తప్పకుండా అది పవర్ స్టార్ సినిమాకు ప్లస్ అవుతుంది. ఒకవేళ అఖండ 2 రేసులో వస్తే దసరాకి టఫ్ ఫైట్ జరుగుతుంది.

# 13 ఏళ్ల తర్వాత రీ ఎంట్రీకి సిద్ధమైన ఎన్టీఆర్ హీరోయిన్.. వారి బలవంతమే అంటూ!




ఎన్టీఆర్ హీరోయిన్ గా పేరు సొంతం చేసుకున్న.. బాలీవుడ్ నటి సమీరా రెడ్డి తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ హీరోయిన్ తెలుగులో మెగాస్టార్ చిరంజీవితో జై చిరంజీవా , జూనియర్ ఎన్టీఆర్ తో నరసింహుడు,అశోక్ వంటి సినిమాలు చేసింది. అయితే తెలుగులో ఈ హీరోయిన్ చేసిన సినిమాలు అంతగా హిట్ కాకపోవడంతో ఈమెను వేరే సినిమాల్లో పెట్టుకోవడానికి టాలీవుడ్ దర్శకనిర్మాతలు అంతగా ఆసక్తి చూపలేదు. దాంతో ఈ హీరోయిన్ కి తెలుగులో ఒక్క హిట్ సినిమా కూడా పడలేదు. అయితే అలాంటి సమీరా రెడ్డి దాదాపు 13 ఏళ్ల తర్వాత మళ్లీ సినిమాలోకి రీ ఎంట్రీ ఇస్తోంది..అయితే రీ ఎంట్రీకి కారణం కూడా తన కొడుకు అంటూ తాజా ఇంటర్వ్యూలో పంచుకుంది. మరి సమీరారెడ్డి రీ ఎంట్రీకి తన కొడుకు ఎలా కారణమయ్యారో ఇప్పుడు తెలుసుకుందాం..చాలా సంవత్సరాల తర్వాత సమీరా రెడ్డి చిమ్నీ అనే హార్రర్ ఫిల్మ్ తో రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఒక పాత రాజ భవనంలో తన కూతుర్ని దుష్టశక్తి నుండి పోరాడే తల్లి పాత్రలో సమీరారెడ్డి కనిపించబోతోంది.అయితే 13 ఏళ్ల తర్వాత తాను సినీ సినిమాల్లోకి రీ ఎంట్రీ గురించి సమీరారెడ్డి మాట్లాడుతూ.. "నేను చివరిగా 2012లో తేజ్ అనే మూవీ చేశాను. ఆ తర్వాత కుటుంబం కోసం సినిమాలకు దూరంగా ఉన్నాను.. కానీ నా కొడుకు బలవంత పెట్టడం వల్లే మళ్లీ తిరిగి సినిమాల్లోకి వస్తున్నాను. 13 ఏళ్ల వయసులో నా కొడుకు నేను నటించిన రేస్ మూవీ చూసి అమ్మా మళ్లీ ఎందుకు నటించడం లేదు. మళ్లీ నువ్వు సినిమాల్లోకి వెళ్లాల్సిందే అంటూ పట్టుబట్టాడు.. కానీ నేను మాత్రం పిల్లల్ని చూసుకోవడంలో బిజీగా ఉండడం వల్లే సినీ ఇండస్ట్రీకి దూరంగా ఉన్నానని నా కొడుకుకి చెప్పాను. కానీ ఇప్పుడు నా కొడుకు పెద్దయ్యాడు. అందుకే రీ ఎంట్రీకి ఇదే సరైన సమయమని సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాను.ఇప్పుడు నేను సినిమాల్లోకి రావడానికి అన్ని విధాలా సిద్ధంగా ఉన్నాననిపిస్తుంది. అందుకే రీ ఎంట్రీ ఇచ్చేసాను. రీ ఎంట్రీలో సెట్లో ఉన్న చాలా మంది నన్ను చూసి వెటరన్ అంటూ పిలిచేవారు. ఆ టైంలో నా లైఫ్ కొత్తగా స్టార్ట్ చేస్తున్నాననిపించింది.. ఇక సెట్ లోకి వెళ్లడంతోనే డైరెక్టర్ యాక్షన్ అని చెప్పినప్పుడు నాలో ఏదో తెలియని ఫీలింగ్ మేల్కొన్నట్టు అనిపించేది.. చిమ్నీ సినిమా కోసం నేను నా శాయశక్తులా కృషి చేశాను" అంటూ తన రీఎంట్రీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది సమీరా రెడ్డి.ఇక సమీరా రెడ్డి చిమ్నీ మూవీ విషయానికొస్తే.. చిమ్నీ టీజర్ లో ఆమె చీకటిలో నడుస్తున్నట్టు, భయానకమైన సన్నివేశాలను ఎదుర్కొన్నట్టు చూపించారు. ఈ సినిమా కథ ఉత్కంఠత, భావోద్వేగంతో కూడి ఉన్నట్టు అర్థమవుతుంది.ఇక దాదాపు 13 ఏళ్ల తర్వాత తెరపై సమీరా రెడ్డిని చూడడంతో ఆమె అభిమానులు హ్యాపీగా ఫీల్ అవుతున్నారు.సమీరా రెడ్డి వ్యక్తిగత విషయానికి వస్తే.. 2014న అక్షయ్ వర్దేని పెళ్లి చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. 2015లో ఓ బాబుకు జన్మనిచ్చింది. సమీరా రెడ్డి సినిమాలకు బ్రేక్ ఇచ్చినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉండేది. అలాగే తరచూ ఇంటర్వ్యూలు ఇస్తూ తాను ఇండస్ట్రీలో ఎదుర్కొన్న క్యాస్టింగ్ కౌచ్ గురించి కూడా బయట పెట్టింది.

# ఇటాలియన్ మోనికాకు చేరిన కూలీ మోనికా పాట



స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తాజాగా మోనికా సాంగ్ తో కుర్రకారును ఉర్రూత లూగించింది. సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ సినిమాలో స్పెషల్ సాంగ్ అయిన మోనికా లో పూజ స్టెప్పులకు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఈ పాట రిలీజ్ అయిన నాటి నుండి ఫుల్ ట్రెండింగ్ లో దూసుకెళ్తోంది. ఒకరకంగా కూలీ సినిమాకు ఈ పాట కూడా హైప్ క్రియేట్ చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు.అయితే డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ ఈ పాటను ఇటాలియన్ బ్యూటీ మోనికా బెలూచికి ట్రిబ్యూట్ గా రూపొందించారు. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్ కు కూడా ఆమెకు ఓ అభిమానియే. అందుకే వీళ్లు కూలీ సినిమా ప్రమోషన్స్ కోసం మోనికా పాటను పెట్టారు. దీనికి పూజా హెగ్డే, కొరియోగ్రాఫర్, అనిరుధ్ అందరూ వంద శాతం ఎఫోర్ట్ పెట్టి క్వాలిటీ ఔట్ పుట్ ఇచ్చారు. దీంతో పాట సూపర్ గా వచ్చింది.తాజాగా ఈ పాటపై ఏకంగా మోనికా బెలూచి దాకా చేరింది. ఈ పాట ఆమెకు కూడా నచ్చిందట. ఈ విషయాన్ని బాలీవుడ్ లో ప్రముఖ విలేకరి అనుపమ చోప్రా వెల్లడించారు. ఈ పాట మోనికా దగ్గరకు చేరడంలోనూ అనుపమే కీలక పాత్ర పోషించారు. అదెలాగంటే... మోనికాకు తెలిసిన ఓ ఫిలిం ఫెస్టివల్ హెడ్ కు అనువమ చోప్రా ఈ పాటను పంపించార. ఆ వ్యక్తి, ఈ పాటను మోనికాకు షేర్ చేశారట. అలా కూలీ లోని మోనికా పాట.. ఇటాలియన్ బ్యూటీ మోనికాకు చేరిందిన్నమాట. అయితే ఆమెకు ఈ పాట బాగా నచ్చిందట.కాగా, పూజా హెగ్డేతో అనుమప తాజాగా చేసిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇది విన్న పూజ షాక్ తో, ఎంతో ఎగ్జైట్ అయ్యింది. మోనికా అంటే తనకే కాదు తన టీమ్ అందరికి కూడా చాలా ఇష్టమని, చెప్పింది. ఆమె మీద ఉన్న అభిమానంతోనే చేసిన ఈ పాట చివరకు మోనికాకు చేరడం పట్ల పూజా ఆనందం వ్యక్తం చేసింది. అయితే ఈ పాట విడుదలయ్యాక.. అనేక మంది నెటిజన్లు మోనికా బెలూచిని ట్యాగ్ చేశారని, కూలీ సినిమా చూడాలని అడిగారని పూజా గుర్తు చేసుకుంది.అయితే ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియా, యూట్యూబ్ లో ఫుల్ హిట్ అయ్యింది. కానీ, ఈ పాట సినిమాలో ఉండదని, ఇది కేవలం బిజినెస్ పర్పస్ కోసమే చేశామని మేకర్స్ ఇప్పటికే చెప్పారు. కాగా రజనీకాంత్, నాగార్జున, ఆమిర్ ఖాన్, శ్రుతి హాసన్ కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా ఆగస్టు 14న రిలీజ్ కానుంది.

# కూలీకి అనిరుధ్ ఇమోజీ రేటింగ్..




కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ కూలీ మూవీ రిలీజ్ కు టైమ్ దగ్గర పడుతున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ మూవీ రిలీజ్ కు టైమ్ దగ్గర పడుతున్న విషయం తెలిసిందే. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఆ గ్యాంగ్ స్టర్ డ్రామాలో టాలీవుడ్ కింగ్ నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నారు. అమీర్ ఖాన్, శ్రుతి హాసన్, సాబిన్ సాహిర్, ఉపేంద్ర సహా అనేక మంది స్టార్ట్ నటీనటులు యాక్ట్ చేస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా.. యువ సంచలనం అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే సినిమా నుంచి రిలీజ్ చేసిన సాంగ్స్ వేరే లెవెల్ రెస్పాన్స్ అందుకోగా.. అనిరుధ్ తన వర్క్ తో అందరినీ ఫిదా చేశారు. ముఖ్యంగా ఆడియో రిలీజ్ ఈవెంట్ లో లైవ్ షోతో ఆకట్టుకున్నారు. మోనికా పాట అయితే గతంలో తాను వర్క్ చేసిన సినిమాలు రిలీజ్ అయిన టైమ్ లో అనిరుధ్.. సోషల్ మీడియాలో రివ్యూస్ ఇచ్చేవారు. ఫైర్, కప్ ఇమోజీస్ తో రివ్యూ పోస్ట్ చేసేవారు. కానీ ఆ తర్వాత కొంతకాలానికి ఆపేశారు. అలా ఇప్పుడు కూలీ విషయంలో కూడా పోస్ట్ చేయలేదు. రిలీజ్ కు మరో రెండు రోజులు ఉన్నా.. ఇమేజీ రివ్యూ ఇవ్వలేదు. దీంతో ఇంకేముంది.. అనిరుధ్ కు సినిమాపై నమ్మకం లేదేమో.. అందుకే రివ్యూ ఇవ్వలేదని అనేక మంది నెటిజన్లు పోస్టులు పెట్టారు. ఇప్పుడు ఆ విషయంపై అనిరుధ్ రెస్పాండ్ అయ్యారు. ఊహాగానాలకు చెక్ పెట్టారు. ముంబైలో రీసెంట్ గా కూలీ హిందీ వెర్షన్ ఆడియో ఆల్బమ్ కు సంబంధించి స్పాటిఫై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. తాను ఎమోజీ సమీక్షలను పంచుకోవడం ఇటీవల మానేశానని వెల్లడించారు. ఎందుకంటే కొన్ని సినిమాలు బాక్సాఫీస్ వద్ద బాగా రాణించవని తనకు తెలుసని, కాబట్టి వాటిని తన సమీక్షలతో హైప్ చేయడం తప్పు అని భావిస్తున్నట్లు తెలిపారు. కానీ ఇప్పుడు రజినీ ఫ్యాన్స్ అంతా తన రివ్యూ కోసం వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు కూడా రివ్యూ ఇవ్వకపోతే కొందరు ఫ్యాన్స్ సినిమా బాగోదని నిర్ధరణకు వస్తారని, తాను కూలీని పూర్తిగా ఆస్వాదించినట్లు తెలిపారు. ఇప్పుడు ప్రత్యక్షంగా చెబుతున్నా వినండి.. అంటూ చెప్పుకొచ్చారు. అభిమానులు కూలీ కోసం కావలసినన్ని ఫైర్, కప్ ఇమోజీస్ ఇచ్చుకోవచ్చని చెప్పారు. కూలీ మూవీకి 10 కప్స్, 10 ఫైర్ ఇమోజీస్ అంటూ రివ్యూ ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# త్రిప్తి డిమ్రి ఆ తప్పు పని చేస్తుందా ఏంటి..?



రణబీర్ కపూర్, సందీప్ వంగ కాంబోలో వచ్చిన 'యానిమల్' సినిమాలో చిన్న పాత్రలో నటించిన త్రిప్తి డిమ్రి ఓవర్ నైట్ స్టార్‌గా నిలిచింది. ఆ సినిమాలో ఉన్నది కొంత సమయం అయినా బోల్డ్ పాత్రలో నటించి గుర్తింపు తెచ్చుకున్న నేపథ్యంలో ఏడాదికి మూడు నాలుగు సినిమాల చొప్పున చేసుకుంటూ దూసుకు పోతుంది. యానిమల్ సినిమాతో వచ్చిన పాపులారిటీతో వరుస సినిమాలు చేస్తున్న త్రిప్తి డిమ్రికి ఆశించిన స్థాయిలో కమర్షియల్ విజయాలు దక్కడం లేదు. ఇప్పటి వరకు యానిమల్ స్థాయి విజయం దక్కలేదు. ఎట్టకేలకు మళ్లీ సందీప్ రెడ్డి వంగ నుంచి త్రిప్తికి పిలుపు వచ్చింది. ప్రభాస్ హీరోగా రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రిని ఎంపిక చేసినట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. త్వరలో షూటింగ్ ప్రారంభం కాబోతుంది.గత రెండేళ్లుగా త్రిప్తి డిమ్రి చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరుస్తూనే ఉన్నాయి. ఇటీవల వచ్చిన ధడక్ 2 సినిమా సైతం అంతంత మాత్రమే అన్నట్లు గా నిలిచింది. ఆ సినిమా కాకుండా రోమియో సినిమాతో రాబోతుంది. ఆ సినిమా పైనా ఈమె ఆశలు పెట్టుకండది. కనీసం ఆ సినిమా అయినా ఆకట్టుకుంటుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఎంపిక అయిన నేపథ్యంలో త్రిప్తి కొత్తగా ఎక్కువ సినిమాలకు కమిట్ కావడం లేదు. ప్రభాస్ తో సినిమా తర్వాత ఖచ్చితంగా త్రిప్తి మరింత బిజీ కావడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. అందుకే ఆమె హిందీతో పాటు ఇతర భాషల్లోనూ త్రిప్తి కొత్త సినిమాలకు దూరంగా ఉండాలని చాలా మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమయంలో త్రిప్తి తమిళ్ హీరో సూర్య సినిమాలో నటించేందుకు ఓకే చెప్పింది. వరుస సక్సెస్‌లతో జోరు మీదున్న తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య హీరోగా ఒక సినిమా రూపొందుతోంది. ఆ సినిమాకు విశ్వనాథన్ అండ్ సన్స్ టైటిల్‌ని పరిశీలిస్తున్నట్లు సమాచారం అందుతోంది. త్వరలోనే సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది విడుదల కాబోతున్న ఈ సినిమాలో హీరోయిన్‌గా మమితా బైజును ఎంపిక చేయడం జరిగింది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయింది. త్వరలోనే సినిమా నుంచి కీలక అప్‌డేట్ వస్తుందని మేకర్స్ నుంచి ప్రకటన వచ్చింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో ఈ సినిమా రూపొందుతున్న విషయం తెల్సిందే.ఇప్పటికే ఒక హీరోయిన్ ఉన్న ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా త్రిప్తి డిమ్రి ఎంపిక అయిందనే వార్తలు వస్తున్నాయి. త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా అయితే ఓకే కానీ సెకండ్ హీరోయిన్‌గా సినిమా చేయడం ఏంటి అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ప్రభాస్ వంటి సూపర్ స్టార్‌తో స్పిరిట్ సినిమాను చేయబోతున్న ఈ అమ్మడు ఎందుకు సూర్య సినిమాకు ఓకే చెప్పింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు త్రిప్తి డిమ్రి ని ఎంపిక చేసినట్లు వెంకీ అట్లూరి లేదా సితార ఎంటర్‌టైన్మెంట్స్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. కనుక ఈ వార్తల్లో నిజం ఉండక పోవచ్చు అంటున్నారు.ఒక వేళ ఈ సినిమాలో త్రిప్తి నిజంగా ఉంటే ఖచ్చితంగా ఈ నిర్ణయంను చాలా మంది తప్పుబడుతారు. స్పిరిట్ సినిమాలో నటించే ముందు ఇలాంటి చిన్న సినిమాను, సెకండ్ హీరోయిన్ పాత్రను చేయడం అనేది అతి పెద్ద తప్పుడు నిర్ణయం అవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి త్రిప్తి స్పందన ఏంటి అనేది చూడాలి.